www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 18 నవంబర్ 2025

ఇంటికి చేరిన కువైట్ బాధితురాలు

ప్రజాశక్తి - అమలాపురం

కువైట్‌లో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెయ్యేరు గ్రామ నివాసి ఆర్.సత్యవతిని కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ ప్రత్యేక చొరవతో సోమవారం స్వగృహానికి చేరింది. 2025 జూలైలో ఉపాధి కోసం కువైట్‌కు వెళ్లిన సత్యవతి అక్కడ తీవ్ర ఆరోగ్య సమస్యలు, పని చేసే ఇంటి వద్ద మానసిక ఒత్తిడులు ఎదుర్కొని అనారోగ్యానికి గురయింది. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించారు. కలెక్టర్ మహేష్‌కుమార్ ఈ అంశాన్ని పర్యవేక్షించి, కువైట్‌లోని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అత్యవసర సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. జిల్లా పరిపాలన సమన్వయంతో సత్యవతిని సురక్షితంగా స్వగృహానికి చేర్చడం విజయవంతమైంది. కుటుంబ సభ్యులు కలెక్టర్‌కి, కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల సుడిగుండంలో గ్రంథాలయాలు

- నిధుల లేమి, అటకెక్కిన డిజిటలైజేషన్
- పేరుకుపోయిన సెస్ బకాయిలు
- పట్టించుకోని స్థానిక సంస్థల అధికారులు

ప్రజాశక్తి - రాజోలు

విజ్ఞానం పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. ఎంతో మందిని మేధావులుగా తీర్చిదిద్దడంలో వాటి పాత్ర వెలకట్టలేనిది. గ్రంథాలయాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, స్థానిక సంస్థలు కొన్నేళ్లుగా నిర్లక్ష్యం చేయడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. గ్రంథాలయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులంటూ కేటాయించడం లేదు. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలు చెల్లించే సెస్సే ఆధారంగా మారింది. స్థానిక సంస్థల నుంచి వచ్చే సెస్సుతోనే గ్రంథాలయాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. పుస్తకాలు, ఫర్నిచర్, స్టేషనరీ కొనుగోళ్లు, పత్రికలు, కరెంట్ బిల్లులు, స్వీపింగ్ ఛార్జీల వంటి చెల్లింపులు ఈ సెస్సులో నుంచి చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం గ్రామ

పంచాయతీలు, మునిసిపాలిటీలు ప్రజల నుంచి వసూలు చేసే పన్నుల్లో 0.08 శాతం గ్రంథాలయాలకు సెస్సుగా చెల్లించాలి. అయితే జిల్లాలో చాలా సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలు తాము ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల్లో గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్సు చెల్లించడం లేదు. మునిసిపాలిటీలు గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సిన సెస్సు సక్రమంగా చెల్లిస్తున్నా, జిల్లాలో గ్రామీణ ప్రాంత గ్రామ పంచాయతీల నుంచి సెస్సు రూపంలో గ్రంథాలయ సంస్థకు జమ చేయడం లేదు. అప్పట్లో తమకు నిధుల సమస్య లేకపోవడంతో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించలేదు. ఈనెల 14 నుంచి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. అయితే లైబ్రరీల్లో సమస్యలు వెక్కిరిస్తున్నాయి. గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత ఇబ్బందిగా మారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 202 లైబ్రేరియన్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు కేవలం 58 మంది పని చేస్తుండగా, 144 ఖాళీలు ఉన్నాయి.

రూ.43 కోట్ల వరకూ సెస్ బకాయిలు..!

గ్రంథాలయాల అభివృద్ధి కోసం ఇంటి పన్నులో 8 శాతం సెస్ స్థానిక సంస్థలు వసూలు చేస్తాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలు సెస్ రూపంలో అందించాల్సిన బకాయిలు సమయానుకూలంగా జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించక పోవడంతో రూ.కోట్లలో బకాయిలు పేరుకుపోతున్నాయి. దీని ప్రభావం గ్రంథాలయ అభివృద్ధిపై పరోక్షంగా పడుతోంది. రాజమహేంద్రవరం, కాకినాడ కార్పొరేషన్లతో పాటుగా పంచాయతీలు నుంచి రావాల్సిన బకాయిలు కోట్లలో పేరుకు పోయాయి. జిల్లా గ్రంథాలయానికి దాదాపు రూ.43 కోట్ల వరకు సెస్స్ బకాయిలు రావాల్సి ఉన్నట్లు సమాచారం. 2012-13 నుంచి 2024 డిసెంబరు వరకు కాకినాడ కార్పొరేషన్ నుంచి రూ.8.50 కోట్లు, రాజమహేంద్రవరం కార్పొరేషన్ నుంచి రూ.18 కోట్లు, 2007-08 ఆర్థిక సంవత్సరం నుంచి 2024 డిసెంబర్ వరకు గ్రామ పంచాయతీల నుంచి రూ.16.50 కోట్లు సంస్థకు రావాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల నుంచి ఎటువంటి బకాయిలు లేక పోవడం గమనార్హం. మండలాల్లోనూ బకాయిలు పేరుకుపోవడంతో రెంట్ ఫ్రీభవనాల్లో గ్రంథాలయాలను నిర్వహించాల్సివస్తుందని లైబ్రేరియన్లు చెప్తున్నారు. బకాయిలు విడుదలైతే తప్ప లైబ్రరీల నిర్వహణ గాడిన పడే అవకాశాలు కనిపించడం లేదు. గ్రంథాలయాలకు చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వస్తుంటారు. వీరిలో అధికంగా దినపత్రికలు, మ్యాగజైన్స్, పోటీ పరీక్షల పుస్తకాలు చదవడానికి పాఠకులు వస్తుంటారు.

విధిగా సెస్‌ను చెల్లించాలి

స్థానిక సంస్థలు ప్రజల నుంచి వసూలు చేసే పన్నుల్లో నుంచి 0.08 శాతం సెస్సు రూపంలో గ్రంథాలయ సంస్థకు విధిగా చెల్లించాలి. జిల్లా గ్రంథాలయ సంస్థకు గ్రామ పంచాయతీల నుంచి రావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు కావడం లేదు. పంచాయితీలలో బకాయిలు పేరుకుపోయాయి. ఈవిషయమై అదనపు కలెక్టర్, డిపిఒలను కలిసి విజ్ఞప్తి చేశాము.

- ఆర్‌సిహెచ్.వెంకటరావు, ఇన్‌ఛార్జ్ కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థ

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, బాధితులు

సమస్యలు పరిష్కారం కోసం ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్‌ఎస్‌లో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు మాట్లాడారు. అల్లవరం మండలం గోడిలంక పంచాయతీలో గత ప్రభుత్వంలో సుమారు 70 మంది పేదలకు గృహ రుణాలు మంజూరు అయినట్లు లెక్కల్లో చూపించి ఆ నిధులను పక్కదారి పట్టించారని అన్నారు. రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా ఈ అవినీతిని బయటకు రాబట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం గ్రామానికి చెందిన దళితులు గృహ నిర్మాణానికి దరఖాస్తు పెడుతుంటే ఇప్పటికే మీరు రుణం తీసుకున్నట్లు అధికారులు తిరస్కరిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ చేసి అర్హులకు గృహ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఇదే గ్రామంలో అక్రమ ఆక్వా చెరువుల వల్ల గాలి, నీరు, వాతావరణం కలుషితం అవుతుందని, అనుమతులు లేని ఆక్వా చెరువులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సరిగట్లపల్లిలోని ఇరిగేషన్ కాలువపై నివాసం ఉండేందుకు తాత్కాలిక నివాసాన్ని దళిత మహిళ సాధనల రత్నకుమారి ఏర్పాటు చేసుకున్నారని, ఆమె పట్ల ఇరిగేషన్ అధికారులు దురుసుగా ప్రవర్తించి తత్కాలిక నివాసాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం దారుణమన్నారు. ముమ్మిడివరం పంచాయతీ పరిధిలో మహిపాల చెరువు ప్రాంతంలో కోటుం రోహిణి చిన్న బండి కొట్టు పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటుందని, స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు వేధింపులకు గురి చేస్తూ దాని తొలగించాలని నోటీసులు సరి కాదన్నారు. ప్రభుత్వ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మి శ్రీనివాసరావు, పోతుల వెంకటేష్, నాగబతుల బాలయోగి, సవరపు చిరంజీవి, కమల, విజయలక్ష్మి, ఎన్.శ్రీనివాసరావు, కోటుం.రమేష్, పి. శ్రీధర్, బాబురావు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన పథకం పరిశీలన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలంలోని భీమనపల్లిలో ఉన్న జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపిడిఒ డి.కృష్ణ, ఎంపిటిసి సభ్యులు దేశంశెట్టి నాగరత్నకుమారి సోమవారం పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో పరిశుభ్రంగా ఆహారాన్ని వండి విద్యార్థులకు వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని వారు రుచి చూచి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే భీమనపల్లి, గొల్లవిల్లి, చల్లపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాలను ఎంపిడిఒ పరిశీలించారు.

మిడ్డే మీల్స్ పథకాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ, ఎంపిటిసి

కో-ఆపరేటివ్ సర్వీస్ జిల్లా అధ్యక్షునిగా యేసునాయన

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎపి కో-ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా పెదపట్నంలంకకు చెందిన ఎం.యేసు నాయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం అమలాపురంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. కార్యదర్శిగా జి.మురళీ సత్యనారాయణ, కోశాధికారిగా వి.రమేష్, కార్యదర్శి మరియు కోశాధికారిగా రమేష్ బాబు, సహాయ అధ్యక్షునిగా ఎ.వరప్రసాద్, ఉపాధ్యక్షునిగా ఎ.స్వర్ణలహరి, సంయుక్త కార్యదర్శి బిఎ.రామకుమార్, జి.జానకి రత్నం, కేడర్ కార్యదర్శిగా ఎం.దివాకర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి టి దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా యేసునాయన మాట్లాడుతూ సంఘ సభ్యులకు మెరుగైన సేవలందిస్తానని హామీ ఇచ్చారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - ఐ.పోలవరం

నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధితులకు విడుదలైన చెక్కులను ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అందజేశారు. సోమవారం మురమళ్ళలోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు, ముమ్మిడివరం మండలాలకు చెందిన 47 మంది బాధితులకు విడుదలైన రూ.36 లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకొనేందుకే సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, నాగిడి నాగేశ్వరరావు, చెల్లి అశోక్, ఒగూరి బాగ్యశ్రీ, పొద్దొకు బాలు, బొంతు శ్రీ రాములు, శ్రీను పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ దాట్ల

పెట్టుబడులకు తెరలేపిన సిఐఐ సమ్మిట్

ప్రజాశక్తి - కొత్తపేట

రెడ్డి అనంతకుమారి

విశాఖలో జరిగిన సిఐఐ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ద్వారాన్ని తెరిచిందని టిడిపి జిల్లా అధ్యక్షురాలు, బిసి కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మక చర్యలకు ఈ సమ్మిట్ ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిదని అన్నారు. ఈ సదస్సు కేవలం పారిశ్రామిక వేత్తల సమావేశం కాదని, ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ పటంలో పెట్టుబడుల వేటలో అగ్రస్థానానికి తీసుకొచ్చేలా చారిత్రక మలుపుగా ఆమె అభివర్ణించారు. ఇతర రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టగా, ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గెలుచుకున్నదని అన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలకు సమానంగా పరిశ్రమలను తీసుకురావడంలో మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె వివరించారు. "ప్రతి జిల్లాకు పరిశ్రమలు రావడం అంటే ఇదే అసలైన వికేంద్రీకరణ" అని ఆమె స్పష్టం చేశారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఎబిసి వంటి సంస్థలు తిరిగి రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

కనీస పెన్షన్ కోసం పెన్షనర్ల నిరసన

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల సమస్యలను ఏడాదిన్నర కాలంగా గాలికొదిలేయడంతో పెన్షనర్లలో తీవ్ర అసహనం పెరుగుతోంది. ఉద్యోగ జీవితమంతా తమ శ్రమను సమర్పించి, ప్రభుత్వ నిర్మాణానికి, పాలనకు వెన్నెముకగా నిలిచిన లక్షలాది మంది రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాలరాయాలన్న ప్రభుత్వాల ధోరణిపై ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) పోరుబాటు పట్టింది. సోమవారం స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద విద్రోహక దినం- నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడలి సత్యనారాయణ, గుబ్బల గోపాలకృష్ణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో పెన్షనర్లకు చెందిన ఒక సమస్య పరిష్కరించలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై పెన్షనర్ల సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 2025 పెన్షన్ వ్యాలిడేషన్ చట్టంతో పెన్షనర్ల హక్కులు హరించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం వల్ల పెన్షన్ నిలిపివేయడం లేదా తగ్గించడం అనేది ప్రభుత్వానికి చట్టపరంగా అధికారం కల్పిండమేనని వారు మండిపడ్డారు. 2025 పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం వల్ల ఉద్యోగులకు డిఎ పెరిగినప్పుడల్లా డిఆర్ రిలీఫ్ అమలు కాదని, పిఆర్‌సి వర్తించదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమిషన్ 2026 జనవరి నుంచి అమలు చేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని 30 లక్షల ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి, బ్యాంకులు, రైల్వేలు, పోస్టల్ తదితర పబ్లిక్ సెక్టార్ సంస్థల ప్రయివేటీకరణ నిలిపివేయాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది, మున్సిపల్, పంచాయతీ కార్మికులు, మిడే మీల్ వర్కర్స్, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది 35 నుంచి 40 సంవత్సరాలు ప్రజాసేవ చేసిన పెన్షన్ లేకపోవడం దారుణమన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు, డిఎ అమలు చేయాలని, కనీస వేతనం వేతనం రూ.26 వేలు అమలు, గ్రాట్యుటీ పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు శ్రీరామ్మూర్తి, కార్యదర్శి వి. బానోజీరావు, నాయకులు ఆదినారాయణ, శిరోమణి, సంసాని రామకృష్ణ, బాల సత్యనారాయణ, పి.కొండలరావు, ఎం.సుబ్బలక్ష్మి, టి.భారతి, తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధన కోసం ధర్నా చేస్తున్న పెన్షనర్లు

వ్యక్తిగత బాధ్యత అధికారులదే..

ప్రజాశక్తి - అమలాపురం

అర్జీల పరిష్కారం కోసం అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సులభంగా, సమయం వృథా కాకుండా, క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు నేరుగా చేరవేసి పరిష్కారం చూపించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ప్రజల నుంచి అర్జీలను ఇతర అధికారులతో కలిసి ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖాధికారుల సమగ్ర పరిశీలనకు పంపి, వేగవంతంగా పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రతి అధికారి వ్యక్తిగత బాధ్యత, జవాబుదారీతనం వహించడం ఎంతో ముఖ్యమని అన్నారు. పౌరులు తమ సమస్యలను 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఏ సమయంలోనైనా తెలియజేయవచ్చని తెలిపారు. పిజిఆర్‌ఎస్‌లో మొత్తం 223 అర్జీలు స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, ప్రతి అర్జీపై సమయానుకూల చర్య తీసుకుని, ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.మాధవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నిశాంతి

కార్టూ'నిజం'



పార్టీ కోసం కష్టపడాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

పార్టీ శ్రేణులంతా కలిసి సమిష్టిగా పార్టీ కోసం కష్టపడాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య పిలుపునిచ్చారు. సోమవారం మామిడికుదురులోని ఆయన స్వగృహం వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి వైసిపిని బలోపేతం చేసే దిశగా కష్టపడి పని చేద్దామన్నారు. పార్టీ అధిస్థానం ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుదామన్నారు. ఆదిత్యను కలిసిన వారిలో అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కొర్లపాటి కోటబాబు, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు తోరం గౌతమ్, అంబాజీపేట మండల యూత్ విభాగం అధ్యక్షులు సూదబత్తుల రాము ఉన్నారు.



ఆదిత్యను సత్కరిస్తున్న వైసిపి నాయకులు

20 నుంచి డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ ఆడిస్మషన్స్ ప్రారంభం కానున్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్‌సిలో బోటనీ, కంప్యూటర్ సైన్స్, కెమిస్ట్రీ, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎ హిస్టరీ కోర్సులలో మిగిలిన ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, సర్టిఫికెట్లతో ఈనెల 20న స్పాట్ అడ్మిషన్ల కొరకు కళాశాలకు హాజరు కావాలన్నారు. మరింత సమాచారం కొరకు సెల్ నెం.99087 38840ను సంప్రదించాలని ఆయన కోరారు.

రైతు బజార్‌ను తనిఖీ చేస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారి విశాలాక్షి

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

రైతు బజార్‌లో అధిక ధరలకు కూరగాయలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కె.విశాలాక్షి హెచ్చరించారు. రైతు బజార్‌లో కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో ఆమె సోమవారం రైతు బజార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వినియోగదారులతో ఆమె మాట్లాడారు. నూతన జిల్లా ఏర్పడిన నేపథ్యంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు రైతు బజార్ల అవసరతపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అధిక ధరలు విక్రయించిన వ్యాపారస్తులపై ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఓపెన్ మార్కెట్ కన్నా తక్కువ ధరలకు తాజా కాయగూరలు రైతు బజార్‌లో లభిస్తున్నట్లు వినియోగదారులు సంతృప్తిని వ్యక్తం చేశారని తెలిపారు. వచ్చే డిసెంబర్ మొదటి వారం నుంచి అన్ని రకాల కాయగూరలు రైతు బజార్లో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వినియోగదారులు బోర్డుపై ఉన్న ధరలను సరిచూసుకొని కాయగూరలు కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

సరిపల్లిలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మండలంలోని సరిపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం అనాతవరం ప్రైమరీ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ గెడ్డం స్వరూపరాణి ప్రారంభించారు. శిబిరంలో ఆప్తాలమిక్ డాక్టర్ ఎంఎన్.చరిష్మా కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 8 మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. అవసరమైన వారికి కళ్ళ జోళ్ళను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గెడ్డం సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి ఎం.కుమారి, గ్రామ పెద్దలు పి.వెంకటేష్, ఇ.సుధాకర్, సిహెచ్.చిట్టిబాబు, ఆశ కార్యకర్త డి..లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వృద్ధిరాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అలమూరు

ఆలమూరుకు చెందిన ఒక వృద్ధ మహిళ తోట లక్ష్మి ప్రమాదవశాత్తు పడిపోవడంతో శస్త్రచికిత్స చేయాల్సి వుంది. ఈ సమాచారం తెలుసుకున్న కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్ ఆమెకు ఆర్థిక సాయం సమకూర్చారు. దీంతో జనార్ధనస్వామి ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు చేతుల మీదుగా సోమవారం ఆమెకు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా బాబి, చల్లా వెంకటేశ్వరరావు, శిరిగినీడి పట్టాభి, కట్టా రాజు, దాసి మోహన్, ఎలుగుబండ్ల కనకయ్య, కోట వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధిరాలికి ఆర్థిక సాయం అందిస్తున్న రాంబాబు

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం, మామిడికుదురు

స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో అమ్మ ప్రేమ, సీనియర్స్ విభాగంలో ప్లాస్టిక్ నిషేధం అంశాలపై పోటీలు నిర్వహించినట్లు గ్రంథాల యాధికారి దానేటి శివకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్, డ్రాయింగ్ టీచర్ అబ్బులు, రిటైర్డ్ టీచర్ చిట్టూరి సత్యనారాయణ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మామిడికుదురు శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఉపాధ్యాయులు జి.లక్ష్మీప్రసన్న, డి.వెన్నెల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని గ్రంథాలయ అధికారి ఎకెవి.సూర్యానారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఈదరాడ బిడిసి యెరుబండి కన్నబాబు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు క్లీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ హెచ్.భానోజీరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో మండలంలోని సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు, ఇంజనీరింగ్ నీటిలో అర్హత సాధించలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిఎ, బికాం, బిఎస్‌సి గ్రూపులో సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న 9 మంది అరెస్టు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో ఖండవల్లి, పెరవలి గ్రామాల్లో పేకాడుతున్న 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు... తమకు అందిన సమాచారం మేరకు సోమవారం ఖండవల్లిలో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి రూ.4,040 నగదును స్వాధీనం చేసుకున్నామనానరు. అలాగే పెరవలిలో నలుగురిని అదుపులో తీసుకుని వారి నుంచి రూ.3,050 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేశామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెం సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కలవలపల్లి గ్రామానికి చెందిన ఇరగవరపు ఆంజనేయులు(22) శనివారం బైకుపై విజ్జేశ్వరంలో ఉన్న తన సోదరి ఇంటికి వెళ్లాడు. అనంతరం రాత్రి 7గంటల సమయంలో తిరుగుపయనమయ్యాడు. బ్రాహ్మణ గూడెం శివారుకు వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను సీతానగరం పోలీసులు ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి కొందరు వ్యక్తులు సీతానగరం పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించారు. అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. కేసు వివరాలను మైనింగ్ శాఖ అధికారులకు బదిలీ చేశారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామ్‌కుమార్ హెచ్చరించారు.

ఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

దుళ్లలో భారీ చోరీ

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల గ్రామంలో సోమవారం భారీ చోరీ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో చెరువు గట్టు మెయిన్ రోడ్‌లోని ముసునూరి సూరిబాబు కుటుంబం నివాసం ఉంటుంది. ఆదివారం వారు ఇంటికి తాళం వేసి అమలాపురంలోని కుమార్తె ఇంటికి వెళ్లారు. సోమవారం వారి ఇంటి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. దీంతో స్థానికులు వారికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన వారు ఇంటికి చేరుకుని పరిశీలించారు. ఇంట్లో ఉన్న ఐదున్నర కేజీలు వెండి వస్తువులు, 20 గ్రాములు బంగారం, రూ.1.75 లక్షల నగదు చోరీకి గురైనట్టు తెలిపారు. ఈ మేరకు వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ అల్లు వెంకటేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించాయి. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో వంగలపూడి గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు వంగలపూడి గొంతాలమ్మ వీధికి చెందిన యాళ్ల శైలు సోమవారం తెల్లవారుజాము నుంచి అదృశ్యమైందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారన్నారు. బంధువులు, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక ఆచూకీ తెలిస్తే కోరుకొండ సిఐ 9440904829, సీతానగరం ఎస్ఐ 9440904832 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

బాలికపై బాలుడు లైంగిక దాడి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల పరిధి నల్లూరు గ్రామంలో 11 సంవత్సరాల బాలుడు 8 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆదివారం జరిగిన ఈ ఘటనపై సోమవారం అంగర పోలీసులకు బాలిక కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అంగర ఎస్ఐ జి.హరీష్‌కుమార్ సోమవారం పోక్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

100 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలోని బౌద్ధ ధమ్మ పీఠం ఆధ్వర్యంలో, మైత్రేయ బుద్ధ విహార్ ఆవరణలో సోమవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 100 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించామని పీఠాధిపతి భంతే అనాలయో తెలిపారు. వేమగిరి, పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల సహకారంతో ప్రతి నెలా మూడవ సోమవారం ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. 20 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారన్నారు.వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, ఆసుపత్రికి తీసుకువెళ్లి, ఆపరేషన్ అనంతరం వారి ఇళ్ల వద్ద దించుతామన్నారు. 15 మందికి కళ్లద్దాలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కిమ్స్ ఆధ్వర్యాన వైద్య శిబిరం

ప్రజాశక్తి - అల్లవరం

మండలంలోని బోడసకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కంటి పరీక్షలు, ఇసిజి, షుగర్, బిపి పరీక్షలను ఉచితంగా చేశారు. అవసరమైన వారికి ఉచితంగా డాక్టర్ సుశీల చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన కిమ్స్ హాస్పటల్ యాజమాన్యానికి సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు దొమ్మేటి శ్రీశాంతిభవాని, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, బొంతు పల్లంరాజు, కారాడి నాగలక్ష్మి, సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతి, పంచాయితీ కార్యదర్శి బి.అదిశంకరం, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కుంగ్‌ఫూలో ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

కాకినాడలో ద్రోణ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో గోల్డెన్ షోటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంగ్ ఫూ పోటీల్లో జొన్నాడ వారియర్ మాంక్స్ కుంగ్ ఫూ అకాడమి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారు. బాలికల విభాగంలో జూనియర్ వైట్ బెల్ట్ విభాగంలో మారిశెట్టి స్నేహం ఉషశ్రీ మొదటి స్థానం, బాయ్స్ ఎల్లో బెల్ట్ విభాగంలో చిరంజీవి రాజు రెండవ స్థానం, ఆరెంజ్ బెల్ట్ విభాగంలో కర్రీ జైదుర్గ సాయిచరణ్ మొదటి స్థానం, తాతపూడి జీవన్‌కుమార్ మొదటి స్థానం, పాలిపి రాజేష్ మొదటి స్థానం, కర్రీ నాగ సంతోష్ మొదటి స్థానం, కోరుకొండ రితీష్‌కుమార్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారని మాస్టర్ సత్తిబాబు తెలిపారు. విజేతలను ఎంపిడిఒ ఎ.రాజు, ఎఒ ఎంవి.మెహర్‌ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ బి.సతీష్, వారియర్ మార్క్స్ కుంగ్ ఫూ ఫౌండర్ ఎల్.వెంకటరెడ్డి, టిడిపి నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి, గొడవర్తి బాబి, జొన్నాడ ఎస్ఎంసి ఛైర్మన్ మెల్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, కోచ్ పి.నానుబాబు, సురేష్ అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ఎంపిడిఒ రాజు



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

లెప్రసీ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట, ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, డాక్టర్ వి.గౌతమి, డాక్టర్ సుమప్రియ ఆధ్వర్యంలో సోమవారం లెప్రసీపై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ నెల 30వ తేదీ వరకూ పిహెచ్‌సి పరిధిలో కుష్ఠ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఉచితం ఎంబి కోర్స్, పివి కోర్స్‌కు ఎండిటి మందులు ఇవ్వనున్నట్లు వైద్యులు తెలిపారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు గుర్తించి ఏడాది పాటు మందులు అందజేయడం జరుగుతుందన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఎఎన్ఎం, పిహెచ్‌సి వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సిహెచ్‌ఒలు బి.అప్పారావు, రవికుమార్, ఎంఎల్‌హెచ్‌పి, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

18న సొసైటీ సభ్యుల సమావేశం

ప్రజాశక్తి - అంబాజీపేట

72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సొసైటీ సంఘం భవనంలో జరిగే సమావేశానికి సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సొసైటీ ఛైర్మన్ అరిగెల సూర్యనారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆత్మ నిర్భర్ భారత్ సాధకాలుగా సంఘాలను తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘ సభ్యులందరూ సమావేశానికి హాజరై సంఘాల బలోపేతానికి సహకరించాలని కోరారు.

యాత్రికులతో నిండిపోయిన క్యూ కాంప్లెక్స్‌లు

కిటకిటలాడిన భీమేశ్వరాలయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

కార్తీక సోమవారం సందర్భంగా భీమేశ్వరాలయం యాత్రికలతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు యాత్రికులు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో ద్రాక్షారామ మెయిన్ రోడ్లన్నీ యాత్రికులతో నిండిపోయాయి. ఆలయ క్యూ కాంప్లెక్స్‌లు అన్ని యాత్రికులతో నిండిపోయి రద్దీ కొనసాగింది. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఆలయ ఇఒ అల్లు వెంకటదుర్గాభవాని, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థలు యాత్రికులకు అల్పాహారం, మజ్జిగ, మంచినీరు సరఫరా చేశాయి.

వాటర్ బాటిళ్ల బహూకరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని మోర్త నెం-2 పాఠశాల విద్యార్థులకు పూర్వ ఉపాధ్యాయురాలు కె.బేబీలక్ష్మి స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారని ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎస్ఎల్‌వి.ప్రసాదరావు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ఎస్‌జిటిగా విధులు నిర్వహించిన బేబీ క్ష్మి ప్రస్తుతం బదిలీపై ఉండ్రాజవరం-2 పాఠశాలకు వెళ్లారన్నారు. 40వ శుభదిన్‌ను పురస్కరించుకుని, ఆమె కుమార్తె రేష్మ ప్రణీత విద్యార్థులకు వాటర్ బాటిళు అందించారన్నారు. అలాగే మిడ్డేమీల్స్‌లో కేసరి, గారెలు అందించారన్నారు.

పోషణ, సంరక్షణ యాక్ట్‌పై రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ యాక్ట్‌పై సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించామని పారా లీగల్ వాలంటీర్ కాకర్ల నరసన్ననాని తెలిపారు. సోమవారం జాతీయ న్యాయ సేవల అధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా అడిషనల్ జడ్జి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఉండ్రాజవరం బేతిన సుబ్బాయమ్మ నందిగం అప్పారావు వృద్ధ జనా సేవాశ్రమంలోని వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకొన్నారు. వారికి మనోధైర్యాన్ని కల్పించారు. న్యాయపరమైన సమస్యలపై మండల న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

పరిసరాల శుభ్రతతోనే ప్రజారోగ్యం

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో పరిసరాల పరిశుభ్రతే ప్రధాన భూమిక పోషిస్తుందని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రాజెక్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ గుర్రాల ప్రసంగిరాజు అన్నారు. సోమవారం ఉనకరమిల్లి, కాటకోటేశ్వరం, తిమ్మరాజుపాలెం పంచాయతీల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రాజెక్ట్ ను సమర్ధవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత పంచాయతీలపై ఉందన్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం తగదన్నారు. నీటి కాలుష్యం వలన వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

పలు చోట్ల వనసమారాధనలు

పలు ప్రాంతాల్లో వన సమారాధనలు సోమవారం ఘనంగా జరిగాయి. పిల్లలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - రామచంద్రపురం, రావులపాలెం

ద్రాక్షారామ మార్కెట్ యార్డ్‌లో రజక చైతన్య సేవా సంస్థ అధ్యక్షులు కాకినాడ రామారావు అధ్యక్షతన రజకుల వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొని మాట్లాడారు. రజకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి చెరువులు కేటాయింపు, రుణాలు మంజూరు, పనిముట్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు -2 ఎంఎల్ఎ గల్లా మాధవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, ఎఎంసి డైరెక్టర్ కేశనకుర్తి వెంకటేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, గుమ్మడి వెంకటరమణ, సూదికొండ రాముడు, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం** ఐక్యతకు ప్రతీకగా వనసమారాధనలు నిలుస్తున్నాయని వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక భద్రమహంకాళి నగర్‌లో రెడ్డి వనసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఐక్యతను, పౌరాణిక సంప్రదాయాలను బలపరిచేందుకు వనసమారాధన కార్యక్రమం నిలుస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో రుడా మాజీ ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి త్రినాథ్‌రెడ్డి, విక్టరీ సంస్థలు అధినేత డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైసిపి నాయకులు కర్రి నాగిరెడ్డి, సిఆర్‌సి అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, ఎంపిపి కర్రి లక్ష్మీ, యువజన నాయకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రావులపాలెంలో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి

రామచంద్రపురంలో మంత్రి సుభాష్‌ను సత్కరిస్తున్న సంఘీయులు

మెగా జాబ్‌మేళాను వినియోగించుకోండి

ప్రజాశక్తి - అమలాపురం

జోయాలూకాస్ జ్యువెలరీ సంస్థలో ఉద్యోగాల కోసం మంగళవారం కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే జోయాలూకాస్ జ్యువెలరీ సంస్థ అమలాపురంలో బ్రాంచ్‌ను ప్రారంభించనున్నదని తెలిపారు. కావున జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు ఉత్తమమైన అవకాశాలను అందించేందుకు ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పట్టణాల నుంచి గ్రామాల వరకు వేలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకా శాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో జోయాలూకాస్ వంటి ప్రముఖ సంస్థ ఇంటర్వ్యూలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం ఆధార్ కార్డు, విద్యార్హత ధృవపత్రాలు, బయోడేటా, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో నిర్దేశిత సమయానికి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.మాధవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జెసి నిశాంతి

ఆర్థిక సాయాన్ని అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

బాధితులకు యుటిఎఫ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఇటీవల కె.పెదపూడి తిరుమనాథం వారి పాలెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో బాధిత కుటుంబాలకు యుటిఎఫ్ ఆర్థిక సాయాన్ని అందించింది. సోమవారం బాధితులను పరామర్శించి బాధితులకు రూ. 12 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జివి.రమణ, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం.సూర్యనారాయణ, పి.విశ్వనాథ్, బిఆర్ఎల్.శ్రీనివాస్, ఎన్.సుధాకర్‌బాబు, జె.గౌతమ్, జి.రాంబాబు, పి.నారాయణమూర్తి, ఐ.బాలాజీ పాల్గొన్నారు. అలాగే మండలంలోని కె.పెదపూడి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన ప్రమాదంలో నిరాశ్రయులకు మాజీ ఎంపిటిసి చిట్టూరి కృష్ణమూర్తి మనవడు విజయ్‌కుమార్, దుర్గ దంపతులు రూ.16 వేల విలువ చేసే వస్త్రాలు, దుప్పట్లు, రగ్గులు, వంట సామాగ్రిని అందించారు.

దాతకు చిత్రపటాన్ని అందిస్తున్న నిర్వాహకులు

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలంకకు చెందిన దాత, మాజీ సర్పంచ్ కొమ్ముల నారాయణమూర్తి, సుశీల దంపతులు అప్పనపల్లి బాల బాలాజీ స్వామి అన్నదాన ట్రస్ట్‌కు రూ.10,116 విరాళాన్ని అందజేశారు. సోమవారం స్వామివారిని దర్శించుకుని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజుకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

53 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక మోడరన్ జిఆర్‌సి జూనియర్ కాలేజీలో మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 63 మందికి ఉచితంగా కళ్ళజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా మోడరన్ కాలేజీ అధినేత లయన్ జివి.రావు కంటికి సంబంధిత సమస్యలతో బాధ పడేవారికి కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం అందజేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది డి.నాగేశ్వరరావు, శివ, నాగలక్ష్మి, రమ్య జ్యోతి, మోడరన్ కాలేజీ ఎన్ఎస్ఎస్ పిఒలు జి.మాణిక్యం, ఎన్.సుధాకర్, ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

రాష్ట్ర మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఈ నెల 28, 29, 30 తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) రాష్ట్ర 24వ మహాసభను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 51 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం, సమ సమాజ స్థాపన కోసం పిడిఎస్‌యు నిరంతర పోరాటం చేస్తోందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక స్పృహ పెంపొందించడం, సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతం పోరాటాలు సాగిస్తున్నదని తెలిపారు. సంఘం భవిష్యత్ కర్తవ్యాలను నిర్ధేశించుకునేందుకు నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక రాష్ట్ర కార్యదర్శి వి.భీమశంకరం, ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి, పివైఎల్ నాయకులు వి.నాగరాజు, పిడిఎస్‌యు నాయకులు ఆర్.మురళీకృష్ణ, ఆర్.చైతన్య, పి.గణేష్, ఎం.మణికంఠ పాల్గొన్నారు.

చట్టాలపై న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సీనియర్ సిటిజన్ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అన్నారు. సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో సీనియర్ సిటిజన్ చట్టాలపై జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో సీనియర్ సిటిజన్‌లకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్ నిర్వహణ, సంక్షేమ చట్టం 2007 ప్రకారం పిల్లలు లేదా వారసులు తమ తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. వృద్ధులకు అవసరమైన సహకారం లేని సమయంలో ట్రిబ్యూనల్‌ను ఆశ్రయిస్తే, దరఖాస్తు చేసిన 90 రోజులలో పరిస్కార మార్గం చూపుతుందన్నారు. చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వరరావు, నాయవాది ఎంటి.ప్రసాద్‌రావు, ఎస్ఐ డి.జ్వాలా సాగర్, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఆలమూరు

రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఈ నెల 26న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్ర మాల మహానాడు జిల్లా కార్యదర్శి దడాల చంద్రరావు పిలుపునిచ్చారు. సోమవారం ఆలమూరు సర్పంచ్ నాతి లావణ్య చేతుల మీదుగా చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాతి కుమార్‌రాజా మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ, రాజ్యాంగ విరుద్ధంగా జిఒ 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునఃసమీక్షించాలని, ఎస్‌సి రిజర్వేషన్‌ను 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు తాళ్లగోయల సుఖిరాజు, ఉపాధ్యక్షులు గంటా మనోహర్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

భీమేశ్వరుని దర్శించుకున్న గౌతమ్ రాజు

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక భీమేశ్వర స్వామిని సినీ నటుడు గౌతమ్‌రాజు దంపతులు సోమవారం దర్శించుకున్నారు. అనంతరం కల్యాణ సోమేశ్వర స్వామి కల్యాణం ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు, గంపల వెంకట సోమరాజు, వాసంశెట్టి భవానీశంకర్, కనకమేడల సాంస్కరనంద స్వామీజీ, మాజీ సర్పంచ్ యాట్ల చిన్న అప్పారావు పాల్గొన్నారు

ఆలయానికి వచ్చిన గౌతమ్‌రాజు

IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA(MACT)
M.V.O.P.No. 74/2022
Between:-
Jeeri Pentayya ...**Petitioner**
And
Sangadi Adivishnu & Others
...**Respondents**
To.
R2. Bondala Udaya Krishna, S/o. Surya Babu.R/o.D.No.62-1-48, Market Veedhi, Jagannadhapuram, Kakinada.
(Owner of Lorry Bearing No. AP07 TD 4268)
పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.28-11-2025** సం॥రం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
దూడల లక్ష్మణరావు (అడ్వకేట్)
డోర్‌నెం. 11-15-9, రామారావుపేట
కాకినాడ. సెల్. 8822112345

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు : కాకినాడ
I.A.No.514/2025; O.S.No.72/2025
Between:
అయ్యల లక్ష్మణరావు ...పిటీషనర్ / ప్లెయిన్‌టిఫ్
మరియు
బండారు పండు, వగైరా
...రెస్పాండెంట్లు / డిఫెన్‌డెంట్లు
R_1/D_1 : బండారు పండు,
S/o. లేటు వీరబద్రరావు, డోర్.నెం.29-9-22, మంధపాటి వారి వీధి, సంతచెరువు దగ్గర, కాకినాడ.
R_2 : బండారు శ్రీధర్,
S/o. లేటు వీరబద్రరావు, డోర్.నెం.29-9-22, మంధపాటి వారి వీధి, సంతచెరువు దగ్గర, కాకినాడ.
పైన తెలిపిన I.A.No.514/2025 లో టెంపరరీ ఇంజంక్షన్ పిటీషన్‌లో మీరు రెస్పాంట్లు నెం.1,2 అయ్యివున్నారు. మరియు పై దావాలో మీరు డిఫెన్‌డెంట్ నెం.1 అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు, సమను పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్ మరియు దావా **ది. 04-12-2025 సం॥** తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం.10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పైన తెలిపిన పిటీషన్ మరియు దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.
|| By Court Order ||
TANALA VEERA PRABHAKAR,
Advocate, #45-5-9, Opp to Venkateswara Swamy Temple, Jaganadhapuram
Kakinada, Cell: 9885244477

In the Court of the III addl District Judge Kakinada
M.V.O.P.No. 103/2024
Between:-
Dadala Anu Radha & another
...**Petitioners**
And
Dadala Eswara Rao and another
...**Respondents**
To.
R1. Dadala Eswara Rao,S/o. Subba Rao, Hindu, Aged 55Years, Sunkata Revu(Village), Tallarevu Mandal.
(Rider cum, owner of Honda Activa Bearing of No. AP 05 E.P.4845)
...**1st Respondent**
In the above matter the above 1st Respondent is avaiding to take court summons Intentionally so you are here by attend before the Hon'ble court on **28-11-2025** at above **10.30 A.M.** either is Person or by Advocate cousel Otherwiese in your absence Other Proceedings follows
(by court order)
S.NOOKARAJU
Advocate ,
Ramaraopet,Kakinada
Cell.9848524409

వేలం ప్రకటన
IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, MUMMIDIVARAM
E.P. No.8/2022 in AACF.No.181/2020
Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Manager, Kakinada ...DHr
and
Ch. Dhana Lakshmi and others ...JDrs
2nd JDr: చింతలపూడి నాగ ప్రసాద్, S/o. చింతలపూడి కొండలరావు, కొబ్బరి వ్యాపారం, డో.నెం.9-134, బూరుగులంక, తానెలంక (PO), ముమ్మిడివరం (మం), డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
పై నెంబరు అమలు గ్రంధములో ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి ఎదుటి **ది.26-11-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు వచ్చి పాడుకొనగలరు. వివరములు కొరకు పై శ్రీ కోర్టువారి నజారత్ ఆఫీసు నందు గాని, డిక్రీ హోల్డర్ గారి అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలియజేయబడును.
SCHEDULE OF PROPERTY BELONGING TO 2nd JDr:
All that the pieces and parcel of that building property situated at East Godavari Dist., Mummidivaram SRO, Mummidivaram Mandal, Tanelanka Panchayati/Village having R.S.No.391/3, bearing D.No.6-172, covered by an extent of 314.6sq.yds of site, thereon RCC building is bounded by:
East: C share land of Chintalapudi Veera Swamy, **West:** Road, **South:** Joint Way, **North:** House and site of Chintalapudi Venkata Rao family.
Within the above said boundaries covered by an extent of 314.6 sq.yds. of site and thereon RCC building with all fixtures and common ways and easement rights.
DHr Value: Rs.10,00,000/-
Amin Value: Rs.25,00,000/-, JDr Value: Not given
REDDY SATYANARAYANA MURTHY
Advocate, Mummidivaram
Cell: 8008442888, 7013468113